దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, మార్చి11: ప్రజావాణి దరఖాస్తులను సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్ని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ధరణి, ఆసరా, రెండుపడక గదుల ఇండ్లు, తదితర సమస్యలపై వచ్చిన 22 దరఖాస్తులను స్వీకరించి పరిష్కరానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. దరఖాస్తుదారులకు సమగ్రంగా సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

భగత్‌సింగ్‌నగర్‌ను అభివృద్ధి చేయండి

ఎదులాపురం,మార్చి11: ఆదిలాబాద్ పట్టణం వార్డు నంబర్16 భగత్‌సింగ్‌నగర్‌లో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లంకరాఘువులు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట కాలనీవాసులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. పక్కా ఇండ్లు, మురికికాలువలు, రోడ్డు నిర్మించాలన్నారు. బస్తీ దవాఖానను , ఏర్పాటు చేయలని అన్నారు. రేషన్‌కార్డులను మంజూరు చేసి రేషన్‌షాపును ఏర్పాటు చేయాలన్నారు. అంగన్‌వాడీ, పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్. స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి కె.ఆశన్న, కాలనీవాసులు ఉన్నారు.

ఖోడద్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

తాంసి(తలమడుగు), మార్చి 11 : మండలంలోని ఖోడద్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంఈవో నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయు లు సంతో శ్ కుమార్, జ్యోతి, సరస్వతి పాల్గొన్నారు.

పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈవో నారాయణ

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

లక్ష్మీపూర్‌లో క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న సభ్యులు

జైనథ్, మార్చి 11 : గ్రామీణ ప్రాంత యువకులు, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని లక్ష్మీపూర్ యూత్ నాయకులు బద్రే సుభాష్, కామ్రే యోగిందర్ అన్నారు. సోమవారం క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి తల్లెల సాయి టీం, రెండో బహుమతి గడ్డం సాయిరెడ్డి టీంలకు బహుమతులు అందజేసి అభినందించారు. కాగా క్రీడాకారులు ఐక్యమత్యంగా ఉండి, గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. కార్యక్రమంలో కామ్రే మనోజ్, అగ్గ మనోజ్ కుమార్, ప్రవీన్, అనిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ప్లంబర్ దినోత్సవం

ఎదులాపురం,మార్చి11: అంతర్జాతీయ ప్లంబర్ దినోత్సవాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని కొమురం భీం భవన్‌లో ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లంబర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సందర్ల నర్సింగవ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అర్క శేషరావులు మాట్లాడుతూ ప్లంబర్‌లు తమ సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు. లేబర్ వెల్ఫేర్ బోర్డు నుండి వచ్చే పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి నెల 1న పనులు బంద్ పెట్టాలన్నారు. ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి వెంకట్ నారాయణ, ప్లంబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రామోజివార్ దేవిదాస్, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శి ఎర్రజి హరీష్, గణేష్, ప్లంబర్లు జనార్ధన్, అజీమ్, గపార్, కైసర్ ఆసిఫ్, ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఎదులాపురం,మార్చి11:మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, కోడిగుడ్ల బిల్లు, అల్పాహారం బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లింగాల చిన్నన్న డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త మోను సవరించి కోడి గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. వంటగ్యాస్ సబ్సిడీపై ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, అడెల్ల, అశ్విని, మీరబాయి, లావణ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్
- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

బోథ్‌లో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, మార్చి 11 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం లబ్ధిదారులకు అందించాలన్నారు. అనంతరం నిగిని అటవీ ప్రాంతంలోని కైలాష్ టెక్డీ పుణ్యక్షేత్రానికి రూ.12 కోట్లతో నూతన రోడ్డు నిర్మాణానికి శ్రీసంత్ లింబాజీ మహారాజ్‌తో కలిసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్, ఆర్ఐ సునీత, జూనియర్ అసిస్టెంట్ ముత్యం, జడ్పీటీసీ ఆర్.సం ధ్యారాణి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, బోథ్ తాజా మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, ఎంపీటీసీ రజియా బేగం, అల్లకొండ ప్రశాంత్, చట్ల ఉమేశ్, ఎల్క రాజు, డాక్టర్ స్వామి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మితో లక్షల కుటుంబాలకు మేలు

భీంపూర్, మార్చి11 : కేసీఆర్ సర్కార్ ప్రారంభించిన కల్యాణలక్ష్మి , షాదీముబారక్ పథకాలు పేద , మధ్యతరగతి కుటుంబాలలో సంతోషం నింపాయని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. భీంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆయన డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి 25 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, ఎంపీపీ కుడిమెత రత్నప్రభ, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, తహసీల్దార్ నారాయణరావు,డీటీ హరిదాస్, ఆర్ఐలు అశోక్,శారద, నాయకులు లింబాజీ ,బాదర్, రవీందర్, జహూర్‌అహ్మద్ , ఉన్నారు.

కేసీఆర్ హయాంలోనే సంక్షేమ పాలన

నేరడిగొండ, మార్చి 11 : కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందిందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, శాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లె నానక్‌సింగ్, వీడీసీ చైర్మన్ ఎలేటి రవిందర్‌రెడ్డి, నాయకులు సురెందర్, గులాబ్‌సింగ్, కరణ్‌సింగ్, మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి, కైలాస్, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

భీంపూర్, మార్చి 12 : మండలం సరిహద్దు కరంజి(టి) వరకు రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు సింగిల్ రోడ్డుగా మంజూరైన ఈ ఆర్‌అండ్‌బీ రోడ్డును డబుల్‌రోడ్డుగా రివైజ్ ఎస్టిమేషన్ చేసే క్రమంలో జాప్యం జరిగిందన్నారు. ఈ పనులు 40 కిలోమీటర్ల వరకు పూర్తయ్యేవరకు ఆగవని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం ల స్మన్న,డీఈ సురేశ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు జి. నరేందర్‌యాదవ్,బక్కి సురేందర్,జహూర్‌అహ్మ ద్, అజయ్, సంజీవ్‌రెడ్డి , ఎం. కల్యాప్‌యాదవ్, బక్కి గోవర్ధన్,ఎల్టి నరేశ్‌రెడ్డి ఉన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను సముదాయించిన ఎమ్మెల్యే

భీంపూర్ మండలం ధనోరా వద్ద సోమవారం ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించే కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి (కాంగ్రెస్) తనకు సమాచారం ఇవ్వలేదని ,ప్రోటోకాల్ పాటించలేదని ఆర్ అండ్ బి డీఈ సురేశ్ రాథోడ్‌పై ఆగ్రహం వ్యక్తంజేశారు. దానికి డీఈ వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ కలుగజేసుకుని వారిని సముదాయించి అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

పల్లెల అభివృద్ధికి కృషి చేస్తా

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి
- గాదిగూడలో విస్తృత పర్యటన
- పలు గ్రామాల్లో బీటీరోడ్ల నిర్మాణానికి భూమి పూజ

గాదిగూడలో బీటీరోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

నార్నూర్,మార్చి11:పల్లెల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానాన్ని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. గాదిగూడ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో, మారేగావ్‌నుండి మేడిగూడ,పావునూర్ లొద్దిగూడ గ్రామాలకు వెళ్లే బీటీరోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. శాలువతో సన్మానించారు. మండలంలోని గిరిజన గూడెల్లో తలెత్తిన సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయిన ప్రతిపక్షంగా ప్రభుత్వంతో పోరాడి సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తానాన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తే ప్రజలకు ప్రయోజకంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటాన్నారు. ఈ కార్యక్రమంలో గాదిగూడ ఎంపీపీ ఆడ చంద్రకళరాజేశ్వర్,జడ్పీటీసీ మెస్రం గంగుబాయిసోము, వైస్ ఎంపీపీ మర్సివనే యోగేశ్, పీఆర్ డీఈ రమేశ్,మండలాధ్యక్షుడు పుసం బాదిరావు, మాజీ సర్పంచులు మెస్రం జైవంత్‌రావ్,దిగంబర్, బాద్దుబాయి,నాయకులు కోవ దేవ్‌రావ్,మెస్రం శేఖర్‌బాబు,యుర్వేత రూప్‌దేవ్,సయ్యద్‌ఖాశీం,లాలా,

695 మంది గైర్హాజరు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 11 : సోమవారం నిర్వహించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 695 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 10,345 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 9650 మంది హాజరైనట్లు తెలిపారు.

దరఖాస్తులు ఆహ్వానం

ఎదులాపురం,మార్చి11: ఉమ్మడి జిల్లాలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు డీఎస్సీ,ఎస్జీటీకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీబీసీడీవో కె.రాజలింగు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జి.ప్రవీణ్ కుమార్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు www.tsbcstudycircle.cgg.gov.in ద్వారా ఈ నెల 14వ తేదీ నుండి ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవలన్నారు. ఈనెల 26వ తేదీ నుండి ఉచిత శిక్ష ణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. వివరాల కోసం 08732221280,9949684959ను సంప్రదించాలన్నారు.

స్వయం ఉపాధితో అండగా నిలవాలి

ఎదులాపురం, మార్చి11: మహిళలు స్వయం ఉపాధి వివిధ రంగాల్లో రాణిస్తూ కుటుంబాలకు అండగా నిలవాలని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. దారుల్ అన్సార్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో మహిళాలకు టైలరింగ్ శిక్షణను అందించారు. ఈమేరకు సోమవారం పట్టణంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా హజ్ సొసైటి అధ్యక్షుడు షాహిద్ అహ్మద్, ప్రముఖ వైద్యుడు సమిఉద్దీన్, ముస్లిం మత పెద్దలు ఉన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా ఏర్పాటు చేయాలి

కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, మార్చి11: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో, ఎంపీవో ,ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్, తాగునీటి సరఫరాపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య రాకుండా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హ్యాండ్ పంప్,పంపు సెట్ రిపేర్లు చేసి వాటి వాడుకలోకి తీసుకురావాలని, మిషన్ భగీరథ లీకేజ్‌లను మరమ్మత్తు చేయాలన్నారు. అవసరమైన చోట కొత్త పైపులు,హౌస్ హోల్డ్ కనెక్షన్‌లు అందించి నీరు సరఫరా పూర్తి జరిగేటట్టు చూడాలన్నారు. భగీరథ నీరు వెళ్ళని చోట ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. పనులన్ని ఈ నెల31లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ సాయన్న, డీపీవో శ్రీలత, మిషన్ భగీరథ ఎస్ఈ సురేష్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఏఈఎస్, ఆర్‌డబ్ల్యుఎస్, ఎంపీడీవోలు, ఎంపీవోలు సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

ఎదులాపురం,మార్చి11: రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మంగళవారం నుండి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస దీక్షలును పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, మైనార్టీ అధికారి రమేష్ రాథోడ్, ముస్లిం మత పెద్దలు సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 12 నుండి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస దీక్షలను శాంతియుతంగా పండగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష సమయంలో మసీదుల వద్ద పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ పనులు చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. ఏమైన ఇబ్బందులు ఉంటే వెంటనే పోలీస్‌ల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

బేతల్‌గూడలో వివరాలు తెలుసుకుంటున్న వైద్యాధికారి రాంబాబు

నార్నూర్,మార్చి11:కుష్ఠువ్యాధి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని వైద్యాధికారి రాంబాబు సిబ్బందికి సూచించారు. సోమవారం మండలంలోని బేతల్‌గూడ గ్రామంలో జాతీయ కుష్ఠువ్యాధి సర్వేను ఇంటింటా నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ వ్యాధి లక్షణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు గుర్తించాలని,లక్షణాలు నిర్ధారణ తర్వాత మెరుగైన వైద్యం అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చౌహాన్ చరణ్‌దాశ్, రాజమ్మ, మాన్కుబాయి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

కొనసాగుతున్న సీసీరోడ్డు పనులు

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఇంద్రవెల్లి, మార్చి11 : మండలంలోని మారుమూల గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలు ముమ్మరంగా కోనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రవెల్లి మండలానికి 2కోట్ల35లక్షలతో సీసీరోడ్లతోపాటు డ్రైనేజీలు, కల్వట్లు మంజూరు చేసింది. దీంతో సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో పూర్తి నాణ్యతను పాటించి నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బోజ్జుపటేల్ అధికారులకు సూచించారు. మండలంలోని వడగాం, పాటగూడ, మారు తిగూడ, దస్నాపూర్, కెస్లాగూడ, శంకర్‌గూడ, దుబ్బగూడ, కొబ్బరిగూడ, దోడంద, ఘట్టేపల్లి, గౌరాపూర్, ముత్నూర్, సమకతోపాటు పలు గ్రామాల్లో అభివృద్ధి నిర్మాణ పనులు చేపడుతున్నారు. ప్రతి గ్రామంలో ఏదో ఒక్క అభివృద్ధి పనిని అధికారులు చేయిస్తున్నారు. గ్రామాల్లో అభివృద్ధి నిర్మాణ పనులు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దోడందలో నిర్మిస్తున్న సీసీరోడ్డు

రేషన్ సరుకులు పంపిణీ

సరుకులు పంపిణీ చేస్తున్న సభ్యులు

ఎదులాపురం,మార్చి11: రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉండే పేద ప్రజలు ఇబ్బంది పడకుండా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నామని సఫాబైతుల్ మాల్ అధ్యక్షుడు మౌలాన సయ్యద్ ముబ్బాషిర్ అహ్మద్ అన్నారు. సోమవారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పేదలకు రేషన్ సరకులను అందించారు. దాదాపు 150 మందికి రేషన్ ప్యాకేజీలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలాన మొహమ్మద్ ముస్తపా, హఫీజ్ బషీర్ అహ్మద్, హఫీజ్ కాజీం, మంజూర్‌అహ్మద్, అంజాత్‌ఖాన్, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వల పనులు ప్రారంభం

ఉట్నూర్ రూరల్, మార్చి 11: మండలంలోని శ్యాంపూర్‌లో సోమవారం వైస్ ఎంపీపీ దావులే బాలాజి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.10 లక్షలతో మురికి నీటి కాల్వల పనులను ప్రారంభించారు. ఈ సం దర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక సదుపాయాలలో భాగంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ నిర్మించడం జరుగుతుందని అ న్నారు. పారిశుధ్యం లోపించడకుండా ఉండాలంటే మురికి నీటి కాల్వలు తప్పకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీష్ జాదవ్, దావుద్, కిష్టయ్య, అభి, తాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జైనథ్, మార్చి 11 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ డీపీఎం హేమలత అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాలతోపాటు మండలంలోని బెల్గవ్, కరంజీ గ్రామాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలతోపాటు రూ.5 లక్షలతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లపై వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం భగవాన్, ఐకేపీ ఏసీ డీజీఎం శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం భగవాండ్లు, సీసీలు శ్రీనివాస్, గొడం గంగారాం, మహిళలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు

ఉట్నూర్ రూరల్, మార్చి 11: ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎండకాలంలో కూలి పని దొరకని వారు ఉపాధి పనులు చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా జాబు కార్డు ఉన్న ప్రతీఒక్కరు ఉపాధి పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కూలీలు ఉన్నారు.

పరీక్షలపై ఆందోళన వద్దు

ఉట్నూర్, మార్చి11: ఈ కాలం పరీక్షల సమయమని విద్యార్థులు ఆందోళన చెందకుండ పరీక్షలు రాయాలని ఆర్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ జాదవ్ రాజేష్ అన్నారు. సోమవారం స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు ప్యాడ్స్, ఎగ్జాం మెటిరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో భయం పొగొట్టేందుకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాల కు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు చంద్ర బాన్, జాదవ్ రవింధర్, జాదవ్ ఉత్తం, ధన్‌రాజ్, నిరోప్ కుమార్, ఆత్మా రాం, మీనాక్షి, ధర్మసింగ్, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

తాగు నీటి సదుపాయం కల్పించాలి

ఉట్నూర్ రూరల్, మార్చి 11: మండలంలోని ఎర్ర గుట్ట గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి మడావి నాగోరావు అన్నారు. సోమవారం గ్రామస్తులతో కలిసి ఐటీడీఏ పివో కుష్బా గుప్తాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కన్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ఎర్రగుట్ట గ్రామంలో దాదాపు 20 కుటుంబాలు ఉన్నాయని, వారికి ఇప్పటి వరకు అధికారులు తాగు నీటి సమస్య తీర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆత్రం సోనేరావు, కన్నిరాం, మడావి గంగా రాం, ఆత్రం భీంరావులు ఉన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

తాంసి(తలమడుగు), మార్చి 11 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ రాజ్ మోహన్ తనిఖీ చేశారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలు, తాగునీరు, వైద్య సిబ్బందిని పరిశీలించారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థులను తనిఖీల అనంతరం పరీక్ష హాల్‌లోకి అనుమతించాలని తెలిపారు.

షరతులు లేకుండా హామీలు అమలు చేయాలి

ఎదులాపురం, మార్చి11: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు షరతులు లేకుండా అమలు చేయాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకుడు మజర్ అన్నారు. గ్యాస్ రూ.1030కే కొనుగోలు చేస్తున్నారన్నారు. కరెంటు బిల్లు సగం మందికంటే ఎక్కువ మందికి రాలేని, రైతుబంధు రూ.7500కోట్లు విడుదల చేయాలేదన్నారు. ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డమైన అమలు కానీ హామీలు ఇచ్చి నమ్మించి మోసం చేసి అధికారం చేపట్టిం దన్నారు. మళ్ళీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం సభలు పెడితే ప్రజా సొమ్ము వృథా చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌కి ఓటువేస్తే రూ.2వేలు కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే రూ.4వేల పెన్షన్ చెప్పి వాళ్ళ ఆత్మగౌరవం మీద దెబ్బ కొట్